అంకితభావం, పట్టుదలతోనే విజయం

'బొమ్మ టెక్ ఫెస్ట్'లో యూనియన్ బ్యాంక్ డీజీఎం హన్మంతరెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న యూనియన్ బ్యాంక్ డీజీఎం హన్మంతరెడ్డి

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 19: విద్యార్థులు సరైన ప్రణాళికతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంతరెడ్డి పేర్కొన్నారు. అంకిత భావం, పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో బొమ్మ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్)-2024 పేరుతో జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్‌ను శుక్రవారం నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని అన్నారు. దానిని గమనించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఇలాంటి జాతీయస్థాయి ఫెస్ట్‌లు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్స్, స్పార్క్ సెన్స్, లైవ్ మోడల్స్ తదితర అంశాలు ప్రదర్శించారు. అవన్నీ వారిలో సృజనాత్మరతలకు దర్పణం పట్టాయి. ఇంజినీరింగ్, ఫార్మసీ, ఇన్ఫర్మేటిక్స్, డిప్లొమా విద్యార్థులు తమ ప్రతిభను ఈ కార్నివాల్ రూపంలో వెలికితీశారు. కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఊదారు శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

400 పైచిలుకు స్థానాలు సాధిస్తాం: బీజేపీ

మామిళ్లగూడెం, ఏప్రిల్ 19: ఈ లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో 400 పైచిలుకు లోక్‌సభ స్థానాల్లో తమ పార్టీ సాధిస్తుందని బీజేపీ నాయకుడు పొంగులేట సుధాకర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం ఆర్‌వో కార్యాలయంలో ఆ పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం అక్కడి మీడియా పాయింట్ వద్ద సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. తమ పార్టీలో టికెట్ పొందలేకపోయిన వారు కూడా పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేస్తున్నారని అన్నారు. అలాగే, ప్రధాని మోదీ కూడా హ్యాట్రిక్ విజయం సాధిస్తారని అన్నారు. అభ్యర్థి వినోద్‌రావు మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు, పార్టీ పెద్దలు, శ్రీరామచంద్రుల ఆశీర్వాదంతో నామినేషన్ వేసినట్లు చెప్పారు. బీజేపీ నాయకులు డీ.సత్యనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన ట్రాక్టర్ రివర్స్ పోటీలు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 18: మండలంలోని ఇనగాలి గ్రామంలో అంకమ్మతల్లి, మహాలక్ష్మి అమ్మవార్ల తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా జరుగుతున్న మండల స్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ట్రాక్టర్ రివర్స్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను శఖునవీడు గ్రామానికి చెందిన యరమల భాస్కర్‌రెడ్డి, యూత్‌సభ్యులు మల్లారపు శ్రీనివాసరావు, చిన్నం రామకృష్ణ, యరమల నర్సిరెడ్డి గెలుపొందారు. బహుమతులను ఈ నెల 21వ తేదీన అందజేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి బీరప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

వేంసూరు, ఏప్రిల్ 19: మండలంలోని కందుకూరులో కురుముల కులదైవమైన బీరప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం నుంచి నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయంటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -1 బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది పెద్దాళ్లు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పొక్కపవు సునీత**, W/o : **పొక్కపవు కిరణ్ కుమార్**, వయస్సు : 45 సం॥లు, **వృత్తి**: గృహిణి, నివాసం: ఇ.నెం. 10-3-140, ప్లాట్ నెం.102, ఫస్ట్‌ఫ్లోర్, జూహాడి అపార్ట్‌మెంట్స్, మామిళ్ళగూడెం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇమ్మటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు పెద్దాళ్ల స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి బప్పులు వార్లేలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

పెద్దాళ్లు ఆస్తి 1 : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము వారి అధికార పరిధి, ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామ పంచాయితి, ముత్తగూడెం గ్రామ రెవిన్యూ సర్వే నెం. 174ఆ/1, 174ఆ/1/2, 174/ఆ & 176ఈ మింజామలి STAMBHADRI URBAN DEVELOPMENT AUTHORITY (SUDA), KHAMMAM RURAL MANDAL, KHAMMAM DISTRICT కార్యాలయము వారిచే జారీచేయబడిన Tentative Layout Plan (T.L.P.) No: 203433/LP/GP/202418/0002/2022, Date: 30.11.2022, Telangana State Real Estate Regulatory Authority (TS RERA) Reg.No: P00800006533, Date: 07.07.2023 ద్వారా SIRI VENTURE పేరుతో అప్రూవల్ పొందిన వెంచర్‌లోని ప్లాటు నెం. 7 భాగీ స్థలము విస్తీర్ణము : 259.67 చ॥గ॥, ప్లాటు నెం. 8 భాగీ స్థలము విస్తీర్ణము : 225.22 చ॥గ॥, ప్లాటు నెం. 9 భాగీ స్థలము విస్తీర్ణము : 225.22 చ॥గ॥, వరకి ఏకఖండముగా మొత్తము విస్తీర్ణము : 710.11 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం. 1107/2024**, గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. 2, 3 & 4, **పడమర** : 30 అడుగుల వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.10 మరియు వెంచర్‌కి చెందిన స్థలము, **దక్షిణం** : వేముల నాగేందర్ రెడ్డి వ్యవసాయ భూమి.

పెద్దాళ్లు ఆస్తి 2 : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము వారి అధికార పరిధి, ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామ పంచాయితి, ముత్తగూడెం గ్రామ రెవిన్యూ సర్వే నెం. 174ఆ/1, 174ఆ/1/2, 174/ఆ & 176ఈ మింజామలి STAMBHADRI URBAN DEVELOPMENT AUTHORITY (SUDA), KHAMMAM RURAL MANDAL, KHAMMAM DISTRICT కార్యాలయము వారిచే జారీచేయబడిన Tentative Layout Plan (T.L.P.) No: 203433/LP/GP/202418/0002/2022, Date: 30.11.2022, Telangana State Real Estate Regulatory Authority (TS RERA) Reg.No: P00800006533, Date: 07.07.2023 ద్వారా SIRI VENTURE పేరుతో అప్రూవల్ పొందిన వెంచర్‌లోని ప్లాటు నెం. 10 భాగీ స్థలము విస్తీర్ణము : 266.64 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం. 1107/2024**, గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : వెంచర్‌కి చెందిన స్థలము, **పడమర** : 30 అడుగుల వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం** : 66 అడుగుల వెడల్పు గల రోడ్డు (ఎన్టీటీఎస్ 50 అడుగుల వెడల్పు రోడ్డు), **దక్షిణం** : ప్లాటు నెం.9.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మద్యం మత్తులో కారు డ్రైవర్ హల్‌చల్

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 19: మద్యం మత్తులో కారును అతివేగంగా నడిపి ఓ వ్యక్తి హల్‌చల్ సృష్టించిన ఘటన శుక్రవారం పట్టణంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బుగ్గపాడు గ్రామానికి చెందిన యాచమనేని సత్యనారాయణ అనే వ్యక్తి మద్యం మత్తులో కారు నడుపుతూ పాతసెంటర్‌లో ఎదురుగా వస్తున్న బైక్, ట్రాలీ ఆటోతో పాటు అక్కడే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న మహిళలకు గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సత్యనారాయణను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

INDUSIND BANK LTD.
LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
1).TATA ACE MEGA BS IV MODEL 2016, TS26T 1384. 2). MAHINDRA JEETOPLUS BS IV, MODEL 2019, TS04UD 0708. 3). APE XTRA LDX+HD BS VI, MODEL 2022, TS04UE 2029. 4). APE AUTO DX BS6, MODEL 2021, TS04UD 7607
Cell:9959401146
PolasJuice Point Lane, ZP Centre Beside Sidhardha Hospitals,Khammam.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మొదటిరోజు నుంచే ఖర్చులు లెక్కించాలి

- ఎన్నికల ప్రక్రియ ముగిసేదాకా అభ్యర్థుల ఖర్చులు నమోదు చేయాలి
- బ్యాంకు ఖాతాలు, అనుమానాస్పద లావాదేవీలను గమనించాలి
- నిఘా బృందాల సమావేశంలో ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యయ పరిశీలకులు

మామిళ్లగూడెం, ఏప్రిల్ 19: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వారు పెడుతున్న ఖర్చుల వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలన బృందా లు కచ్చితంగా నమోదు చేయాలని ఖమ్మం లోకసభ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రా ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు, డిజిటల్ ట్రాన్జాక్షన్లు, అనుమానాస్పద లావాదేవీలపై నిఘా పెట్టాలని సూచించారు. ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ సునీల్‌దత్‌తో కలిసి ఖమ్మం ఐడీవోసీలో ఖర్చు నిఘా బృందాలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో అన్ని బృందాలూ సమన్వయంతో విధు లు నిర్వర్తించాలని సూచించారు. డబ్బు, మద్యం, ప్రలోభాల రహిత ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, ఎస్ఎస్‌టీల ప్రదేశాలు మార్చుతూ ఉండాలన్నారు. జప్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెద్ద మొత్తంలో నగదు జప్తు జరిగినప్పుడు ఐటీ శాఖకు సమాచారమిచ్చి నిబంధనలను పాటించాలని సూచించారు. ర్యాలీ లు, సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులను నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చే యాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా రోజువారీ దినపత్రికల్లో వచ్చే పెయిడ్ న్యూస్‌పై దృష్టి సారించాలని, సోషల్ మీడియాపై పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశించారు.

పకడ్బందీగా నిఘా ఏర్పాట్లు: కలెక్టర్

కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయన్నారు. వీటిల్లో 24 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 45 ఎస్ఎస్‌టీ బృందాల పటిష్ట నిఘా ఏర్పాటుచేశామని తెలిపారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులను, విధుల్లోని నిఘాల బృందాలను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. సువిధ సింగిల్ విండో ద్వారా ఎన్నికల సంబంధ అన్ని అనుమతులనూ జారీ చేస్తున్నట్లు తెలిపారు.

12 ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు: సీపీ

సీపీ సునీల్‌దత్ మాట్లాడుతూ.. జిల్లాలో 12 ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. స్థానిక పోలీసులు తనిఖీలు చేస్తున్నారని, పోలింగ్‌కు ముందు డ్రై డే నాడు మిర్రర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఇతర అధికారులు మురళీధర్ రావు, కే.శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలతో ఉపాధి హామీ నిర్వీర్యం

కారేపల్లి, ఏప్రిల్ 19: ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండెబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం మండలంలోని అప్పాయిగూడెం, గొల్లగూడెం, ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో ఉపాధి పనులకు కేటాయింపులు నామమాత్రం చేస్తున్నారని అన్నారు. 200 రోజుల పనిదినాలు రోజు వారీ వేతనం రూ.600 చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పండుగ కొండయ్య, భూక్యా రమేష్, కరపటి అరుణ, దాసరి మల్లయ్య, సైదులు, వెంకన్న, కిషన్ మల్లమ్మ, సుజాత, కళమ్మ, కృష్ణవేణి, శేఖర్, ఉపేందర్‌రావు, మోహన్ పాల్గొన్నారు.

'సంసిద్ధం' యాప్‌పై అవగాహన

పెనుబల్లి, ఏప్రిల్ 19: మండల పరిధిలోని కుప్పెనకుంట్ల రైతువేదికలో సూపర్‌వైజర్ భవానీ అంగన్‌వాడీ టీచర్లకు శుక్రవారం సంసిద్ధం యాప్‌పై అవగాహన కల్పించారు. సీపీడీవో కృష్ణకుమారి, ఏసీపీవో మెహరున్నిస్సాబేగం, సూపర్‌వైజర్ మహాలక్ష్మి, మధులత, హబిమున్నిస్సాబేగం, రోజా, కరుణకుమారి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

సత్తుపల్లి టౌన్: స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేందర్

వేంసూరు, ఏప్రిల్ 19: పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయి వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బీరాపల్లి, కుంచపర్తి, మర్లపాడు, వేంసూరు గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న ఆదర్శ పాఠశాలల పనితీరు, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను ఆయన పరిశీలించారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, దివ్యాంగులకు సదుపాయాలు ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన వెంట తహసీల్దార్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: ఆర్డీవో

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 19: లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని జ్యోతి నిలయంలోని స్ట్రాంగ్‌రూమ్, ఉర్దూ పాఠశాల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. స్ట్రాంగ్‌రూం వద్ద కమిషనింగ్ సదుపాయం, బారికేడ్లు ఏర్పాటు చేయాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద వాహనాల పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలోని రేజర్ల, కొత్తూరు, గౌరిగూడెం, కిష్టారం, చెరుకుపల్లి, యాతాలకుంట, నారాయణపురం, రామగోవిందాపురం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం గంగారం చెక్‌పోస్టును సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో, ఎన్నికల డీటీ శివ, ఆర్ఐలు జాని, నరేష్, సర్వేయర్ నాగు, సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డీవో

ఎర్రుపాలెం, ఏప్రిల్ 18: మండలంలోని మీనవోలు, చొప్పకట్లపాలెం, మామునూరు, కండ్రిక, జమలాపురం గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను ఆర్‌డీవో జీ గణేష్ శుక్రవారం పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎర్రుపాలెం బోర్డర్ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ఎం ఉషాశారద, ఎంపీడీవో నరేంద్ర, ఎంపీవో శ్రీలక్ష్మి, కార్యదర్శులు, బీఎల్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి

సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నీలోహనా

మధిర, ఏప్రిల్ 18: ప్రజలకు అందుబాటులో ఉండి సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని నేషనల్ హెల్త్‌మిషన్ (ఎన్‌హెచ్ఎం) జిల్లా ప్రోగ్రాం అధికారి నీలోహనా, మధిర డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని దెందుకూరు పీహెచ్‌సీ, మడుపల్లిలోని పట్టణ దవాఖానాను వారు శుక్రవారం సందర్శించారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవలపై వివరాలు అడిగి రికార్డులు పరిశీలించారు. మడుపల్లి బస్తీదవాఖానాలోని సేవలు, బ్లడ్‌శాంపిల్స్, టార్గెట్, రోజువారి ఓపీ సేవలు, రికార్డులు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, మాస్ మీడియా అధికారి కాశీనాథ్, పీహెచ్‌సీ, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

మతోన్మాదుల చర్యలను ఖండించిన ఎన్‌సీసీ

మాట్లాడుతున్న అలవాల కరుణాకర్

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 19: మతోన్మాదుల చర్యలు, వికృత చేష్టలను నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్‌సీసీ) శుక్రవారం తీవ్రంగా ఖండించింది. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ క్రీస్తు మందిరంలో మండల అధ్యక్షుడు రవి కిరణ్ పాల్ అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎన్‌సీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో మదర్‌థెరిస్సా స్కూల్‌ను అల్లరి మూకలు ధ్వంసం చేయడం సిగ్గు చేటన్నారు. ఈ దాడులను ఖండించేందుకు 29న ఎన్‌సీసీ రాష్ట్ర సదస్సు సత్తుపల్లిలోని లక్ష్మిప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని తెలిపారు. స్వరూప్‌రాజ్, పింగుల సామేలు, సంఘసాని శ్రీనివాస్, దైవప్రసాద్, జాన్‌మార్క్, వరప్రసాద్, పాల్‌రాజ్, యాబు, ఐ.శ్రీనివాసరావు, కాంతారావు, దేవసహాయం, మాథ్యూస్, యాకోబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

సత్తుపల్లి, ఏప్రిల్ 19: మాదిగ జాతికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు కొలిశపోగు వెంకటేశ్వరరావు, ఏపూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సత్తుపల్లిలో జాతీయ ఉపాధ్యక్షుడు ఇస్నేపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాదిగ జాతి అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేదిలేదని, కాంగ్రెస్ రాజకీయంగా బొంద పెడతామన్నారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు, అబద్ధపు మాటలు పలికిన రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను ఓడించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, గొల్లమందల ముత్తారావు, దారెల్లి వెంకటేశ్వరరావు, బొక్కా వెంకటేశ్వరరావు, పరిగడుపు రాము, కోట ప్రసాద్, జొన్నలగడ్డ లక్ష్మణ్, బొల్లెపోగు పెద్దరామకృష్ణ పాల్గొన్నారు.

గురుకులాల్లో సీట్లు సాధించిన సీపీఎస్ వైరా విద్యార్థులు

విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న హెచ్ఎం భాస్కర్‌రావు

వైరా టౌన్, ఏప్రిల్ 19: ఇటీవల నిర్వహించిన గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశపరీక్షలో వైరా సీపీఎస్ (గుట్టబడి) విద్యార్థులు అధిక సీట్లు సాధించారని హెచ్ఎం నాగబత్తిని భాస్కర్‌రావు తెలిపారు. పాఠశాలలో 41మంది విద్యార్థులు పరీక్షలకు రాయగా 37మంది విద్యార్థులు సీట్లు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు గృహలక్ష్మి, శ్రీనివాసచారి, విజయకుమారి స్వీట్లు తినిపించి అభినందించారు.

విగ్రహ ప్రతిష్ఠలో సండ్ర పూజలు

పూజలు చేస్తున్న సండ్ర వెంకటవీరయ్య

పెనుబల్లి, ఏప్రిల్ 19: సంస్కృతీ, సంప్రదాయాలు కాపాడేందుకు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు భక్తిభావం ఎంతో అవసరమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండలంలోని భవన్నపాలెంలో జరుగుతున్న ఆంజనేయస్వామి విగ్రహ, బొడ్రాయి ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో కనగాల వెంకట్రావు, చెక్కిలాల మోహన్‌రావు, చెక్కిలాల లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కాటమనేని వెంకటేశ్వరరావు, తావునాయక్, చెలికాని నీలాద్రిబాబు, సోది రాంబాబు, పద్దం శ్రీనివాసరావు, పద్దం వీరభద్రరావు సోడె వెంకటేశ్వరరావు, బేతి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.,

తెట్టెలపాడులో..

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 19: మండలంలోని తెట్టెలపాడులో శుక్రవారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ పుసులూరి నరేందర్ తదితరులు పాల్గొని పూజలు చేశారు.

రేపు ఇంటర్ ఫస్టియర్ గురుకుల ప్రవేశ పరీక్ష

వైరాటౌన్, ఏప్రిల్ 19: తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ ఇంగ్లిష్ మీడి యం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపుల్లో చేరేందుకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వైరా టీఎస్ఆర్ఎస్ స్కూల్ కాలేజీ ప్రిన్సిపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాల కోసం 040-24734899, 949096 7222, 8008118813 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రఘునాథపాలెం, ఏప్రిల్19: కుట్టు మిషన్లతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఖమ్మం కరూర్ వైశ్యాబ్యాంక్ మేనేజన్ తాటికొండ వెంకట సుబ్బారావు అన్నారు. శుక్రవారం నగరంలోని పాండురంగాపురం, ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం ప్రాంతాల్లో 'మై పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో కరూర్ వైశ్యా బ్యాంక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 50మంది మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికేట్లను మేనేజర్ అందజేశారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు మాదిరెడ్డి శ్రీదేవి, సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అపర్ణ

సత్తుపల్లి, ఏప్రిల్ 19: వేసవి తీవ్రత దృష్ట్